# <u>ఇస్రాయెల్ కు రాష్ట్రపతి పర్యటన</u>

అక్టోబర్ 6, 2015

ఇస్రాయెల్ స్టేట్ అధ్యక్షుడు, HE Mr. ర్యువెన్ రివ్లీన్ ఆహ్వానం మేరకు, భారత రాష్ట్రపతి, శ్రీ ప్రణబ్ ముఖర్జి, అక్టోబర్ 13-15, 2015 లలో ఇస్రాయెల్ లో మొట్ట మొదటి అధికార పర్యటన చేయనున్నారు. గౌరవనీయులైన రాష్ట్రపతి తో పాటు కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి, శ్రీ తావర్ చంద్ గెహ్లోట్, పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు, విద్యా మరియు విద్యా సంబంధ సంస్థల సీనియర్ ప్రతినిధులు మరియు పాత్రికేయుల బృందం వెళుతుంది.

ఈ పర్యటనలో, గౌరవనీయులైన రాష్ట్రపతి, అధ్యక్షుడు రివ్లీన్ మరియు ప్రధాన మంత్రి, Mr బెంజమిన్ నేతన్యహు ఇంకా ఇస్రాయెలి పార్లమెంట్, నేస్సెట్, స్పీకర్, Mr. యులి-యోల్ ఏదేల్స్టీన్ తో సమావేశాలు మరియు చర్చలు జరుపుతారు. పర్యటనలో, గౌరవనీయులైన రాష్ట్రపతి నేస్సెట్ ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఇరు పక్షాలు సంస్కృతి, విద్యా, శాస్త్ర మరియు సాంకేతిక రంగాలలో అనేక MOUలు సంతకాలు చేస్తారు.

భారత్ ఇస్రాయెల్ తో 1992 దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకున్నది మరియు అప్పటి నుండి ఈ బంధం ఓ బహుకోణ భాగస్వామ్యముగా ఎదిగింది. ద్వైపాక్షిక ఆసక్తి కలిగిన వ్యవసాయం, శాస్త్ర మరియు సాంకేతిక, విద్యా వగైరా వంటి అనేక రంగాలలో రెండు దేశాల సహకారం కొనసాగుతుంది. ఈ పర్యటన ఇరు పక్షాల సహకారాన్ని మరింత దృఢం చేయటమే కాకుండా పరస్పర అవగాహన్ని పెంచగలదు. ఇస్రాయెల్ లోని భారత రాయబార కార్యలయం భారత నాగరికుల కొరకై నిర్వహిస్తున్న ఒక ఫంక్షన్ లో కూడా గౌరవనీయులైన రాష్ట్రపతి పాల్గొంటారు.